# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 104 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 24 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# సీజేపీ ఉద్యమం మరింత ఉద్ధృతం

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

**చర్చలకు ప్రభుత్వం సిద్ధం.. కానీ వెనక్కి తగ్గని విద్యార్థి నేతలు!**

**సీజేపీ నేతలతో చర్చలు కొనసాగించాలని కేంద్రం ప్రతిపాదన, తిరస్కరించారని ప్రభుత్వ వర్గాల వెల్లడి**

**ప్రధాన్ రాజీనామా సహా మూడు డిమాండ్లపై కట్టుబడి ఉన్నామని సీజేపీ స్పష్టం**

**నిరసనలపై విచారణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిల్**



**న్యూఢిల్లీ, జులై 23 (ప్రభాత ఉదయం)**

నీట్ పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలోని విద్యార్థి ఉద్యమం రోజురోజుకూ మరింత ఉద్ధృతమవుతోంది. జూన్ 20 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న ఈ నిరసనలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయత్నిస్తుండగా, మరోవైపు తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఎలాంటి రాజీ ఉండదని సీజేపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నీట్‌తో పాటు ఇతర అంశాలపై చర్చలకు ప్రభుత్వ ద్వారాలు తెరిచే ఉన్నాయని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ విద్యార్థులకు సూచించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చలకు సిద్ధమని స్పష్టంచేశారు. ఈ మేరకు మీడియా ద్వారా ఆయన విద్యార్థులను చర్చలకు ఆహ్వానించారు. "మీడియా ద్వారా ప్రభుత్వం తరఫున ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నా. చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వం తలుపులు తెరిచే ఉన్నాయి. యువతకు ఇది ఒక ఆహ్వానం. ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆందోళనకు సంబంధించిన విషయాలతో పాటు, ఇతర అంశాలపై కూడా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని తెలిపారు.

**ఎక్కడ కోరితే అక్కడ చర్చలకు సిద్ధం!**

"చర్చలకు ఎంత సమయం అవసరమైతే అంత సమయం కేటాయించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల్లో వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ ..మిగతా 2లో



# గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ

**గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి**

**పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట పొందింది**

**గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి**

**ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు**

**బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, జులై 23 (ప్రభాత ఉదయం)**

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే ..మిగతా 2లో

# పార్లమెంటులో ప్రతిష్టంభన



**నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం**

**ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు**

**విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా** 2

**పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు**

# గ్లోబరినాతో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

**రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతిపై సిట్ విచారణకు సిద్ధమా**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు**



**హైదరాబాద్, జులై 23 (ప్రభాత ఉదయం)**

గ్లోబరీనా తన బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇప్పటికే పరువు నష్టం నోటీసులు పంపానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. లోకభవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకం మాత్రమే అని విమర్శించారు. 'గ్లోబరీనా నిజంగానే నా బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుంది మీ ప్రభుత్వమే ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుని, ఇపుడు అది నా బినామీ సంస్థ అని చెప్పడం ఎంతవరకు సమంజసం' అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో, రాత్రి బీజేపీతో ఉంటారంటూ దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కు ఒక మూట ఇస్తే, ..మిగతా 2లో




## నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

**సెలవులు ప్రకటిస్తున్న యాజమాన్యాలు!**

**హైదరాబాద్, జులై 23 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేడు పలు విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చా యి, నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడంతోపాటు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పలు విద్యార్థి ..మిగతా 2లో

# ఆధునిక హంగులతో తెలంగాణ శాసనసభ

**పనులు పరిశీలించిన సిఎం రేవంత్**


**నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**



**హైదరాబాద్, జులై 23 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ శాసనసభ భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ ..మిగతా 2లో





## డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్, జులై 23 (ప్రభాత ఉదయం)**

నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను ..మిగతా 2లో

# సీజేపీ ఉద్యమం మరింత ఉద్ధృతం

**మొదటి పేజీ తరువాయి...**

నడ్డాతో పాటు నేను కూడా పాల్గొంటా. ఈ చర్చల ద్వారా మనం పరిష్కారం దిశగా అడుగులు వేయవచ్చు. మీరు ఎక్కడ కోరితే అక్కడ చర్చలకు సిద్ధం. నడ్డా గారి నివాసం లేదా ఆయన కార్యాలయంలోనైనా చర్చలు జరపవచ్చు. ఈ విషయంలో మాకు ఎటువంటి పట్టింపులు లేవు. అత్యంత వినయంతో నేను మిమ్మల్ని కోరుతున్నాను రండి, కూర్చోండి, చర్చించండి. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అందరం కలిసి ఒక ప్రయత్నం చేద్దాం" అని జితేంద్రం సింగ్ తెలిపారు ఇదివరకే జూలై 20న సీజేపీ ప్రతినిధులు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి తమ డిమాండ్లను వినిపించారు.

వాటిని సంబంధిత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సీజేపీ తెలిపింది. ఇక ఉద్యమం విరమించాలంటే మూడు కీలక డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని సీజేపీ స్పష్టం చేసింది. మొదటిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, రెండోగా నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని, మూడోగా శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై నమోదైన కేసులను ఉ పసంహరించుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి కేసులు నమోదు చేయబోమని ప్రభుత్వ హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.

**రాజీనామా విషయంలో ఎలాంటి రాజీ ఉండదు!**

సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ఎలాంటి రాజీ ఉ ండదు. ఆయన పదవి నుంచి తప్పుకునే వరకు ఉద్యమం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అలాగే నిరసనలు పూర్తిగా శాంతియుతంగా సాగాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్‌తో పలుమార్లు మాట్లాడినట్లు వెల్లడించిన ఆయన, ఉద్యమం హింసాత్మకంగా మారకుండా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

అదే సమయంలో ఉద్యమంలోకి అసాంఘిక శక్తులు చొరబడే అవకాశం ఉందని కూడా సౌరవ్ దాస్ ఆరోపించారు. గతంలో జరిగిన కొన్ని ఉద్యమాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మ-రోవైపు, జూలై 20న జరిగిన "సంసద్ చలో" కార్యక్రమం తర్వాత దిల్లీలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం జరిగిన విషయం తెలిసిందే.

**ప్రశ్నించడం కంటే వారి ఆందోళనలను వినడం ముఖ్యం**

ఈ నేపథ్యంలో సోనం వాంగ్‌చుక్ భార్య, హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లద్దాఖ్ సహ వ్యవస్థాపకురాలు గీతాంజలి అంగ్మో సోషల్ మీడియా వేదికగా స్పందించారు. శాంతియుతంగా నిరసనలు చేస్తున్న విద్యార్థులను ఆధారాలు లేకుండా హింసాత్మక ఘటనలతో ముడిపెట్టడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. "విద్యార్థుల ఉద్దేశాలను ప్రశ్నించడం కంటే వారి ఆందోళనలను వినడం ముఖ్యం. మన పిల్లలను నేరస్తులుగా చూపించడం సరైంది కాదు" అని వ్యాఖ్యానించారు. అలాగే, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తల్లి అనితా దీప్కే కూడా నిరసనకారులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించారు. "ఏ తప్పూ చేయని విద్యార్థులను జంతువుల్లా కొట్టడం చూడటం చాలా బాధగా ఉంది. ప్రభుత్వం వారి మాట వినాలి. అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలి" అని ఆమె అన్నారు. ఇక ఈ నిరసనలపై న్యాయస్థానాల్లో కూడా విచారణలు కొనసాగుతున్నాయి. సీజేపీ ఉద్యమం వెనుక విదేశీ నిధులు, రాజకీయ జోక్యం ఉన్నాయా అనే అంశాలపై దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించింది. నిరసనల కారణంగా దిల్లీలో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఇదే సమయంలో, నిరసనకారులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారంటూ దాఖలైన పిటిషన్లపై కూడా దిల్లీ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీసీటీవీ ఫుటేజ్ సహా అన్ని ఆధారాలను భద్రపరచాలని అధికారులను ఆదేశించింది.

**జోక్యం చేసుకుంటానన్న సీజేఐ**

నిరసనల ప్రభావం దిల్లీ రవాణా వ్యవస్థపై కూడా పడింది. భద్రతా కారణాల రీత్యా సుప్రీంకోర్టు మెట్రో స్టేషన్‌తో పాటు మొత్తం 16 మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేశారు. దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం లోపు సమస్య పరిష్కారం కాకపోతే తాను స్వయంగా జోక్యం చేసుకుంటానని తెలిపారు. అలాగే, ప్రస్తుత పరిస్థితుల కారణంగా న్యాయవాదులు హాజరుకాలేకపోయిన సందర్భాల్లో ప్రతికూల ఆదేశాలు జారీ చేయవద్దని ఇప్పటికే సూచించినట్లు వెల్లడించారు.

ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ అంశంపై స్పందించారు. యువత భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరేదీ లేదని పేర్కొన్న ఆయన, పేపర్ లీక్ కేసుల్లో వేగంగా విచారణ జరిపేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. సీజేపీ ఉద్యమం ఇప్పుడు కేవలం విద్యార్థి సమస్యగా కాకుండా రాజకీయ, న్యాయ, సామాజిక కోణాలను సంతరించుకుంది. ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇస్తున్నప్పటికీ, ప్రధాన డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గబోమన్న సీజేపీ వైఖరి కారణంగా ప్రతిష్టంభన కొనసాగుతోంది.

## నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

**మొదటి పేజీ తరువాయి...**

సంఘాల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి : ఈ 24న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ప్రకటనలో కోరాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. దేశ విద్యావ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. సెలవులు ప్రకటిస్తున్న యాజమాన్యాలు! : ఈ నేపథ్యంలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించాయి. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సెలవుకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు సందేశాల ద్వారా తెలియజేస్తున్నాయి. బంద్ కారణంగా రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు రేపు మూతపడే అవకాశం ఉంది.

## పార్లమెంటులో ప్రతిష్టంభన

**మొదటి పేజీ తరువాయి...**

పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఏ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.



## ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు అప్రజాస్వామికం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(ప్రభాత ఉదయం)**

లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని, విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, కేటిదొడ్డి మండలాధ్యక్షుడు ఉరుకుంద అన్నారు. విద్యార్థుల న్యాయమైన హక్కులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన ఏఐసీసీ నాయకులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గురువారం కేటిదొడ్డి మండల కేంద్రంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ భవిష్యత్తైన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన పేపర్ లీకేజీ ఘటనలు అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని,ఆ హక్కును కాలరాస్తూ కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం,అరెస్టులు చేయడం బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేటి దొడ్డి సర్పంచ్ డి నారాయణ, కొండాపురం సర్పంచ్ ఎస్ పవన్ కుమార్ రెడ్డి, యర్సన్దొడ్డి సర్పంచ్, మాజీ సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లమ్మకుంట రిజర్వాయర్ భూసేకరణ సర్వే అడ్డుకున్న రైతులు



**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23 (ప్రభాత ఉదయం)**

రాజోలి మండల పరిధిలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించతలపెట్టిన మల్లమ్మకుంట రిజర్వాయర్ భూసేకరణ సర్వేను స్థానిక రైతులు అడ్డుకున్నారు. గురువారం రిజర్వాయర్ నిర్మాణ పరిధిలోని భూములను సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను నిలదీసి, సర్వే ప్రక్రియను నిలిపివేశారు. భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం తగిన భూపరిహారం అందించాలి. అలాగే పూర్తిస్థాయి ప్రత్యామ్నాయ పునరావాస చర్యలు చేపట్టి, వీలైతే 'భూమికి భూమి' కేటాయించేలా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

## గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థ

**మొదటి పేజీ తరువాయి...**

పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెపతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినపడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెపకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు. బీజేపీలో అంతర్గత కలహాలు ఉ న్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌకన్ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌకల్లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## గ్లోబరినాతో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

**మొదటి పేజీ తరువాయి...**

బీజేపీకి రెండు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. నేను సీఐడీ విచారణకు సిద్ధం. రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి అంశంలో సిట్, సీఐడీ విచారణకు సిద్ధమా' అంటే మాజీ మంత్రి సవాల్ విసిరారు. మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా సీఎం భయ పడుతున్నారన్నారు. ఓ వైపు పాత కేసుల భయం, మరోవైపు అమృత్ పథకం, ఇతర కాంట్రాక్టుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాజీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. గ్లోబరీనా సంస్థపై రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. రుజువు చేయాలని లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

### ఆధునిక హంగులతో

## తెలంగాణ శాసనసభ

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లకణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రితో కలిసి మరమ్మతు పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. శాసనసభ భవనం ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.

## డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'ఏదైనా తప చేసి ఉంటే నేను మాత్రమే చేశాను. నా భార్య, పిల్లలు ఏ తప్పూ చేయలేదు. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచివాళ్లు. నేను చనిపోయిన తర్వాత ఎవరైనా నా భార్యను పిల్లల్ని వేధించినా, హింసించినా దెయ్యమై వదిలిపెట్టను. ఎందుకంటే వాళ్లు అంటే నాకు చాలా ఇష్టం. అమ్మని, అక్కని జాగ్రత్తగా చూసుకో' అంటూ కొడుకుకు సూచిస్తూ డైరీలో స్వామి సూసైడ్ నోట్ రాశారు. కానిస్టేబుల్ బలవన్మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కానిస్టేబుల్ మృతదేహాన్ని డీజీపీ కార్యాలయం నుంచి ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక అధికారులు అక్కడకు చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. కానిస్టేబుల్ స్వామి రాసిన సూసైడ్ నోట్‌పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే స్వామి సూసైడ్‌కు బెట్టింగ్ కారణమని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్వామి కుటుంబసభ్యులు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## గగన్ పహాడ్‌లో ఆక్రమణకు గురవుతున్న
# చెరువులను పరిశీలించిన హైడ్రా అధికారులు

**బుద్వేల్, జూలై 23 (ప్రభాత ఉదయం) :**

గగన్ పహాడ్ లో అక్రమణ కు గురౌతున్న చెరువు లను కా పాడాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను ఇటీవల కలసి ఫిర్యాదు చేయడంతో గురువారం హైడ్రా అధికారులు గగన్ పహాడ్ చెరువులను పరిశీలించారు. గగన్పహాడ్ లోని ప్రెస్టీజ్ పక్కన గల పెద్ద చెరువు, మామిడి కుంట, అప్ప చెరువు, బ్రహ్మణ కుంట లు అన్యాక్రాంతం అవుతున్నాయని శీలం తిరుపతి రెడ్డి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిం దే. గురువారం హైడ్రా ఏసీపీ శ్రీకాంత్ రెడ్డి, డీఈ అన్నాజీ రావు, ఇన్స్పెక్టర్ సైదులు లు గగన్ పహాడ్ వచ్చారు. ముందుగా వారు మామిడి కుంట ను పరిశీలించారు. అనంతరం అప్ప చెరువు కు వెళ్లి పరిశీలన చేశారు. ప్రెస్టీజ్ ను ఆనుకుని ఉన్న పెద్ద చెరువు పరిశీలన కు రావాలని కోరగా, తమకు ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం లో ఆ చెరువు లేదని తెలిపారు. అయినా శీలం తిరుపతి రెడ్డి తో పాటు స్థానికులు పట్టుబట్టడంతో



గగన్ పహాడ్ లోని చెరువులను పరిశీలించడానికి వెళ్తున్న హైడ్రా అధికారులు



పెద్ద చెరువు ను పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

అధికారులు పెద్ద చెరువు ను కూడా పరిశీలించారు. బ్రాహ్మణ కుంట రికార్డులలో లేదని చెబుతు ఆ చెరువు ను పరిశీలన చేయకుండానే వెళ్లిపోయారు. అధికారులకు బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి దగ్గరుండి చూపించారు.




రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో చిట్టీ ల బాధితులు

## చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి నుంచి డబ్బులు ఇప్పించండి:

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**బుద్వేల్, జూలై 5 (ప్రభాత ఉదయం)**

చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకుని తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరుతు పలువురు బాధితులు గురువారం రాత్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం... బుద్వేల్ గ్రీన్ సిటీ స్ట్రీట్ నెం బర్ - 2 లో నివాసం ఉండే అశోక్ అనే వ్యక్తి 10 సంవత్సరాలకు పైగా చిట్టీలు వేసేవాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. అతని వద్ద 25 మందికి పైగా చిట్టీలు వేయడం జరిగిందన్నారు. చిట్టీలు ఎత్తుకున్న చాలా మందికి చిట్టి డబ్బులు ఇవ్వలేదని వాపోయారు. గత కొంత కాలంగా చిట్టి డబ్బులు ఇవ్వమని అడుగుతుంటే ఇస్తాను.. అంటు కాలయాపన చేస్తున్నారన్నారు. పోలీసులు విచారణ జరిపి కష్టపడి నెల నెల సంపాందించి చిట్టీలు వేసిన డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని బాధితులం దరు కలసి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిట్టీల బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన మాట నిజమే : ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి బుద్వేల్ కు చెందిన పి అశోక్ అనే వ్యక్తి చిట్టీల పేరుతో తమను మోసం చేసి డబ్బులు ఇవ్వడం లేదని పోలీసు స్టేషన్ కు వచ్చిన మాట నిజమేనని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బాధితులకు అశోక్ ఇవ్వాల్సిన డబ్బు కోటి రూపాయలకు పైగానే ఉందని తెలిసిందని, అంత మొత్తమైతే ఆ కేసు ను సీసీఎస్ చూస్తుం దని చెప్పడం జరిగిందన్నారు.




రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య

## రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో జీవించాలి: ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య

**బుద్వేల్, జూలై 5 (ప్రభాత ఉదయం)**

రౌడీ షీటర్లు గా ఉన్న వారు సత్ప్రవర్తన కలిగి జీవించాలని అతా బిపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య తెలిపారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు గా ఉన్న వారిని బ్యాచ్ ల వారిగా ఆయన స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. గురువారం పలువురు రౌడీషీటర్లను ఆయన కౌన్సిలింగ్ చేశారు. మంచి అలవాట్లతో జీవించాలని సూచించారు. ఎవరైన చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ప్రతి రౌడీ షీటరు గురిం చి పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు.

## ప్రతి మహిళ ఓటరు జాబితాలో
# పేర్లు నమోదు చేసుకోవాలి

**మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మీ**

**బుద్వేల్, జూలై 23 (ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరు ఓటరు జాబితా లో తమ పేరు ఉండేలా చూసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు అబ్దేశి సదాలక్ష్మీ పిలుపునిచ్చారు. మైలార్దేవుపల్లి డివిజన్ ఉడంగడ్డ లో నివాసం ఉండే సదాలక్ష్మీ కి స్థానిక బీఎల్ ఓ పద్మ ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎ సదాలక్ష్మీ మాట్లాడుతూ, ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం చాలా ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. ఆగస్టు 3వ తేదీ లోగా ప్రతి ఓటరు తమ పేర్లు ఓటరు జాబితా లో నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారంలో 2002 లో ఎక్కడ ఓటు వేశారు.. ఓటరు కార్డు నెంబరు ఎంత అనే వివరాలను రాయాల్సి ఉంటుం దన్నారు. కొత్తగా ఓటు వేస్తున్న వారు తమ తల్లిదండ్రుల ఓటరు కార్డు పేరు రాసి తమ వివరాలు రాస్తే సరిపోతుందన్నారు. కొత్తగా ఒక పాస్పోర్టు సైజు ఫోటో పెట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి మహిళ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా లో పేరు ఉంటేనే రేషన్ కార్డు ఇసా రని, సంక్షేమ పథకాలు పొందుకోవడానికి వీలుంటుందని గుర్తు చేశారు.



బీ ఎల్ ఓ పద్మ నుంచి ఎన్యూమరేషన్ ఫారాన్ని తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు అబ్దేశీ సదాలక్ష్మి

## భర్త, అత్త వేదింపుల కారణంగా ఓ గృహిణి ఆత్మహత్య

**బుద్వేల్, జూలై 23 ( ప్రభాత ఉదయం)**

: అత్త, భర్త వేదింపుల కారణంగా ఓ గృహిణి ఆత్మహత్య చేసుకు ంది. ఈ సంఘటన గురువారం బండ్లగూడ ఆదర్శనగర్ బస్తీ లో జరిగింది. వివరాలను రాజేంద్రనగర్ ఎస్ఐ రాఘవేందర్ వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం సేడెం ప్రాంతానికి చెందిన ఆశమ్మ కూతురు శ్రీదేవి (25) ను ఆరు సంవత్సరాల క్రితం దామరగిద్ద ప్రాంతానికి చెందిన మహిపాల్ వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం. గత కొంత కాలంగా శ్రీదేవి ని భర్త మహిపాల్, అత్త లక్ష్మీ లు వేదిస్తున్నారు. మనస్తాపానికి గురైన శ్రీదేవి గురువారం మద్యాహ్నం ఇంట్లో రేకుల క్రింద వేసే ఇనుప రాడ్ కు చీర తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్ఐ రాఘవేందర్ మృ తదేహాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆత్మహత్య చేసుకున్న శ్రీదేవి తల్లి ఆశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీదేవి



**మైలార్దేవుపల్లి డివిజన్ ఆప్కో కాలనీ లో నిర్మిస్తున్న మహిళా భవన నిర్మాణ పనులను గురువారం స్థానిక నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, మైసి రెడ్డి లు మహిళలతో కలసి పరిశీలించారు. మహిళా భవనం పూర్తయితే ఆప్కో కాలనీ తో పాటు పరిసర బస్తీలకు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.**

**- బుద్వేల్, ప్రభాత ఉదయం**



## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(ప్రభాత ఉదయం)**

నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ చేస్తూ గురువారం గద్వాలలో బి ఆర్ ఎస్ యు, పిడిఎస్ యు , ఏఐఎస్ఎఫ్, యూఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్‌ను అనిశ్చితిలోకి నెట్టిందన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడం కిరాతక చర్య అని విమర్శించారు.





## బోనాల ఉత్సవాలకు ఆలయాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై23(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రగతికాలనీలో నిర్వహించనున్న బోనాల మహోత్సవాల ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయాల్లో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించిన ఆయన,డివిజన్ పరిధిలోని అన్ని దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించేందుకు పారిశుద్ధ్యం,తాగునీరు,విద్యుత్,భద్రత తదితర అన్ని వసతులను కల్పించాలని సూచించారు. పండుగ ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఆలయాలను సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆర్.కృష్ణ యాదవ్,రావుల భాస్కర్, ప్రతాప్ రెడ్డి,దాసు,చిన్న అక్కెం జంగయ్య యాదవ్,సురేష్ ముదిరాజ్‌తో పాటు దేవాలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

**ఉత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్,**

**గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,జులై23(ప్రభాత ఉదయం)**



గత 47 సంవత్సరాలుగా భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ స్ఫూర్తితో సామూహిక గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్,గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్,లు అన్నారు.లోకమాన్య బాల గంగాధర్ తిలక్ 170వ జయంతి సందర్భంగా భాగ్యనగర్ గణేష్ చౌరస్తా సమితి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి వారు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాష్ట్ర భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి,లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏడాది జూలై 23న తిలక్ జయంతి సందర్భంగా కార్యాలయాన్ని ప్రారంభించి,వినాయక చవితి నుంచి అనంత చతుర్దశి వరకు ఆధ్యాత్మిక,సాంస్కృతిక,సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.లోకమాన్య తిలక్ ప్రారంభించిన సామూహిక గణేష్ ఉత్సవాలు సమాజంలో ఐక్యత,దేశభక్తి,సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయని అన్నారు.ఈ ఏడాది కూడా వినాయక చవితి నుంచి అనంత చతుర్దశి వరకు భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



విద్యార్థులనుదేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీ హెచ్ హరి కృష్ణ

## పశువైద్య శస్త్ర చికిత్స విధానంలో ఎస్సీ విద్యార్థులకు శిక్షణ

**బుద్వేల్, జూలై 23 (ప్రభాత ఉదయం)**

పోటీ ప్రపంచంలో పశువైద్య విద్యార్థులు పాఠ్యాంశ పరిజ్ఞానం తో పాటు శస్త్ర చికిత్స లో ప్రాయోగిక నైపుణ్యాలను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలని పీవీ నర్సిం హ్మారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు, ఇంచార్జి డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ సీహెచ్ హరిక్రిష్ణ అన్నారు. పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల పశువైద్య ఆధ్వర్యంలో బీవీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న షెడ్యుల్డు క్యాస్ట్ విద్యార్థులకు గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) షెడ్యుల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ లో బాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ సీహెచ్ హరిక్రిష్ణ మాట్లాడుతూ, కంపానియన్ జంతువుల వైద్యంలో పెరుగుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు స్వయం ఉపాధి దిశగా కూడా ముందుకు సాగాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో ఉత్తమ పశువైద్య నిపుణులుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి మాధురి, శిక్షణ కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జె రాధాక్రిష్ణారావు, డాక్టర్ డి దినేశ్, డాక్టర్ అరవింద్ లు పాల్గొన్నారు.

# స్టార్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేక “పెయిన్ , పాలియేటివ్ కేర్ సర్వీసెస్” ప్రారంభం

**సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించిన భారత మాజీ ఉ పరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు లిపలువురు ‘హెల్త్‌కేర్ హీరోల’కు సన్మానం**

**హైదరాబాద్, జూలై 23(ప్రభాత ఉదయం)**

నానక్‌రామ్‌గూడలోని స్టార్ క్యాన్సర్ సెంటర్ (స్టార్ హాస్పిటల్స్) క్యాన్సర్ చికిత్స విభాగంలో గురువారం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. క్యాన్సర్ రోగులకు నొప్పులు, ఇబ్బందుల నుండి ఉపశమనం అందించేందుకు ఉ ద్దేశించిన ప్రత్యేక “పెయిన్ ఒ పాలియేటివ్ కేర్ సర్వీసెస్” ని అధికారికంగా ప్రారంభించింది. ఈ సేవలతో, సమగ్ర క్యాన్సర్ చికిత్సతో పాటు పూర్తి స్థాయి ప్రత్యేక పెయిన్ ఒ పాలియేటివ్ కేర్ సేవలను నేరుగా అందిస్తున్న హైదరాబాద్‌లోనే మొదటి ప్రైవేట్ ఆసుపత్రిగా స్టార్ హాస్పిటల్స్ నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిభారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడ చేతుల మీదుగా ఈ సేవలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీచంద్ మన్నం,డాక్టర్ రమేష్ గూడపాటి, డాక్టర్ సాయినాథ్ బెతనాభొట్ల, డాక్టర్ విపిన్ గోయల్, శ్యైరాజ్ కుమార్ పి, ప్రదీప్ చౌదరిలి (ఫిలాంత్రపిస్ట్/సామాజిక వేత్త) పాల్గొన్నారు.

విశేష సేవలకు గౌరవ సన్మానం

ఈ ప్రారంభోత్సవ వేడుకలో భాగంగా క్యాన్సర్ రోగుల సంరక్షణలో అసాధారణమైన అంకితభావం, నిస్వార్థ సేవలు అందించిన పలువురు ప్రముఖులను, వైద్య నిపుణులను సన్మానించారు:

ప్రదీప్ చౌదరి పేద క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్సల కోసం ఆర్థిక సాయం (స్పాన్సర్‌షిప్) అందించినందుకు ఆయనను సన్మానించారు.

డాక్టర్ గౌడ శ్రీహరి 1,000 ఉచిత క్యాన్సర్ శస్త్రచికిత్సలు పూర్తి చేసిన అరుదైన మైలురాయిని సాధించినందుకు ఆయనను గౌరవించారు.

డాక్టర్ గాయత్రి పలాట్ ప్రభుత్వ రంగంలో ప్రత్యేక పాలియేటివ్ కేర్ సేవల ఏర్పాటుకు చేసిన మార్గదర్శక కృషికి గాను సన్మానం అందుకున్నారు.

స్టార్ హాస్పిటల్స్ సిబ్బంది: రోగుల సంక్షేమం పట్ల అసాధారణ నిస్వార్థత, సానుభూతి మరియు అంకితభావాన్ని ప్రదర్శించినందుకు వారిని గౌరవించారు.

**పెయిన్ ఒ పాలియేటివ్ కేర్ ముఖ్యాంశాలు**

కొత్తగా ప్రారంభించిన ఈ విభాగం రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి , వారి చికిత్స ప్రయాణంలో




ప్రతి దశలోనూ గౌరవాన్ని పునరుద్ధరించడానికి 360-డిగ్రీల సమగ్ర మద్దతును అందిస్తుంది:

ప్రారంభ దశ నుంచే సంరక్షణ : వ్యాధి నిర్ధారణ అయిన మొదటి రోజు నుంచే నొప్పులు మరియు ఇతర లక్షణాల ఉపశమన మేనేజ్‌మెంట్ ప్రారంభమవుతుంది. ఇది కీమోథెరపీ, రేడియేషన్, సర్జరీ వంటి యాక్టివ్ చికిత్సలతో పాటు సమాంతరంగా పనిచేస్తుంది.

అధునాతన నొప్పి నివారణ : టార్గెటెడ్ ఇంటర్‌వెన్షనల్ విధానాలు (నెర్వ్ బ్లాక్స్, ఇంట్రాథెకల్ పంప్స్) , ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రత్యేక స్టెప్-లాడర్ ప్రొటోకాల్స్ ద్వారా ఉపశమనం.

బహుళ విభాగాలు కలసికట్టుగా : సైకో-ఆంకాలజీ (మానసిక మద్దతు), న్యూట్రిషనల్ కౌన్సెలింగ్, ఫిజికల్ రిహాబిలిటేషన్ 24/7 ఎమర్జెన్సీ పెయిన్ సపోర్ట్‌తో కూడిన సమగ్ర సంరక్షణ.

ప్రముఖుల ప్రసంగాలు

“హైదరాబాద్ గచ్చిబౌలిలోని నానక్‌రామ్‌గూడ వద్ద ఉన్న స్టార్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్ రోగుల కోసం పెయిన్ ఒ పాలియేటివ్ కేర్ సేవలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ప్రత్యేక పెయిన్ ఒ పాలియేటివ్ ఆంకాలజీ సేవలను అందిస్తున్న తొలి ప్రైవేట్ ఆసుపత్రిగా స్టార్ హాస్పిటల్స్ నిలవడం అభినందనీయం. రోగులకు సమగ్ర , బాధ్యతాయుతమైన క్యాన్సర్ సంరక్షణను అందించడంలో వారి అంకితభావానికి ఇది నిదర్శనం.

క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి ఉపశమనం, గౌరవం , జీవన ప్రమాణాలను పునరుద్ధరించాలనే ఈ ఆసుపత్రి లక్ష్యం ప్రశంసనీయం. రోగిని ప్రాధాన్యతగా ఉంచి వైద్యం చేయడం ద్వారా... స్వస్థత అంటే కేవలం వ్యాధిని నయం చేయడం మాత్రమే కాదని, బాధను తగ్గించడం మరియు మానవ గౌరవాన్ని కాపాడడం అని ఈ వైద్యులు నిరూపిస్తున్నారు.

ఆంకాలజిస్టులు , పాలియేటివ్ కేర్ నిపుణులు కలిసి పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆధునిక వైద్యం చెప్తోంది. పాలియేటివ్ కేర్ అనేది ప్రధాన చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు, అలా అని ఇది కేవలం చివరి దశల్లో మాత్రమే ఇచ్చేది కాదు. ఇది ప్రధాన చికిత్సలతో పాటు సమాంతరంగా పనిచేస్తూ రోగి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ రావడానికి జన్యుపరమైన అంశాలు, పర్యావరణ మార్పులు, ఆహార అలవాట్లు, పరిశుభ్రత లోపించడం మరియు ఆధునిక జీవనశైలి ఒత్తిళ్లు కారణమవుతున్నాయి. అందుకే క్యాన్సర్ నివారణ అనేది జాతీయ ప్రాధాన్యతగా మారాలి.

క్రమం తప్పకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం క్యాన్సర్ నియంత్రణలో అత్యంత ముఖ్యం. ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలి. ప్రారంభంలోనే గుర్తించడం వల్ల అనేక రకాల క్యాన్సర్లను సమర్థవంతంగా నయం చేయవచ్చు.” ఎం. వెంకయ్యనాయుడు , భారత మాజీ ఉపరాష్ట్రపతిలి

“క్యాన్సర్ సంరక్షణ అంటే కేవలం జీవితానికి సంవత్సరాలను జోడించడం మాత్రమే కాదు, ఆ ప్రతి సంవత్సరానికి జీవాన్ని, గౌరవాన్ని జోడించడం. ప్రారంభం నుంచే మెడికల్ ఆంకాలజీ చికిత్సలతో పాటు పాలియేటివ్ కేర్‌ను అందించడం ద్వారా రోగులు తమ చికిత్స ప్రయాణంలో బలాన్ని, సౌకర్యాన్ని మరియు మనశ్శాంతిని పొందేలా చూస్తాం.” --- లిడాక్టర్ సాయినాథ్ బెతనాభొట్ల,

“శస్త్రచికిత్సలు వ్యాధిని నయం చేయడానికి లేదా నిర్వహించడానికి సహాయపడతాయి, కానీ రోగి నొప్పిని తగ్గించి వారి దైనందిన సౌకర్యాన్ని పునరుద్ధరించడం అంతే ముఖ్యం. ప్రత్యేక పాలియేటివ్ ఆంకాలజీ ద్వారా రోగులు తక్కువ అసౌకర్యంతో థెరపీలను పొందేలా నిరంతర సహాయాన్ని అందిస్తాం.” --- లిడాక్టర్ విపిన్ గోయల్,

“మేము స్టార్ హాస్పిటల్స్‌కు పునాది వేసినప్పుడు మా లక్ష్యం స్పష్టం: క్లినికల్ ఖచ్చితత్వాన్ని మానవీయ సానుభూతితో జోడించడం. పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ సర్వీస్ ప్రారంభం ఆనాటి మా వాగ్దానానికి సహజ రూపం. ఒక హెల్త్‌కేర్ సంస్థగా మా ప్రతిభ కేవలం వ్యాధిని నయం చేయడంలోనే కాదు, ప్రతి దశలోనూ రోగిని ఎంతగా ఆదరిస్తున్నామనే దానిపై ఆధారపడి ఉంటుంది.” --- లిడాక్టర్ రమేష్ గూడపాటి,

“స్వస్థతకు మందుల కంటే ఎక్కువ అవసరం --- అది రోగి యొక్క శారీరక, భావోద్వేగ , సామాజిక అంశాలను స్పృశించే సమగ్ర విధానాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ రోజు మేము మా ఆంకాలజీ సేవలను విస్తరింపజేస్తూ, నిస్వార్థంగా సేవ చేస్తున్న హీరోలను గౌరవిస్తున్న వేళ, రోగులకు మరియు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.” --- లిడాక్టర్ గోపీచంద్ మన్నం,

# ఎస్ఐఆర్‌లో పాల్గొనండి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి..

**ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**పటాన్ చెరు, జూలై 23 (ప్రభాత ఉదయం):**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.






అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు. పటాన్చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉ ందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతాలు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.



# ఓటు ఎంతో విలువైంది.. ఎస్ఐఆర్ తప్పక చేసుకోండి

**కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పిలుపు**

**కూకట్ పల్లి, జూలై 23 (ప్రభాత ఉదయం)**

ప్రతీ ఒక్కరి ఓటు ఎంతో విలువైంది, ఏ ఒక్కరి ఓటు ఎస్ఐఆర్ ప్రక్రియ నుండి పక్కకు జరగకూడదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం బాలానగర్ డివిజన్ లోని శ్రీశ్రీ నగర్ లో ఎస్ఐఆర్ ఓటరు ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందో పరిశీలించారు. జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు ప్రక్రియలో అక్కడకు విచ్చేసిన ఓటర్లతో ఆయన మాట్లాడారు. ఓటర్ల చేతిలో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాన్ని ఆయన పరిశీలించారు. కొన్ని ఎస్ఐఆర్ ఓటరు దరఖాస్తులో కొన్ని తప్పులు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ ఓటరు దరఖాస్తును నింపడంలో బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా కొంత మేరకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉ ందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ నెంబర్ 30 బి.ఎల్.ఎ.బందిగా బాల నరసింహ, పోలింగ్ బూత్ నెంబర్ 31 బి.ఎల్.ఎ.మాదరి శ్రీనివాస్, ముప్పూరి బాలరాజు, ఖాదర్, రుక్మద్దీన్, అలీం భాయ్, గాలి నరేష్, జమీర్, ఖల్నాయక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ స్వామి గౌడ్‌కి అభినందనల వెల్లువ

**శాలువాతో సత్కరించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూలై 23 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐ డి స్వామి గౌడ్ ని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి స్వీట్లు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా వివేకానంద నగర్ సెక్టార్ ఎస్సై నర్మదా మేడం ని చంద్రశేఖర్ ఎస్ఐ ని కలిసి శాల తో సన్మానం చేశారు. అనంతరం సిఐ డి స్వామి గౌడ్ మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రాంతంలో బోనాలు వినాయక చవితి ఉత్సవాలు భారీగా జరుగుతాయి కావున ప్రజలకు భక్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తామని తెలిపారు. పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి పోలీసు అధికారులు ఎల్లప్పుడూ శాంతియుతంగా పండుగలు జరుపుకోవడానికి ప్రజలకు ఎల్లవేళలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి పోలీసు అధికారులు ఎల్లప్పుడు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కెవి రావు, సూర్యనారాయణ, నాని, అఖిల్, యశ్వంత్ తదితరులు కలిసి సిఐ కి, ఎస్సై కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజీ ఘటనపై శంషాబాద్‌లో కాంగ్రెస్ నిరసన..

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్..**

**శంషాబాద్,జులై23(ప్రభాత ఉదయం)**



ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలు,వారికి మద్దతుగా వెళ్లిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అప్రజాస్వామికంగా అడ్డుకుని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకమర్రి మహేందర్ ముదిరాజ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు,పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్,సర్పంచులు రవీ నాయక్,లింగం,ఆంజనేయులు, గోపాల్ నాయక్,లు మాట్లాడుతూ...నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఈ ఘటనపై నైతిక బాధ్యత స్వీకరించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే,విద్యార్థుల హక్కులను పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై బలప్రయోగం చేయడం,వారికి సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన రాహుల్ గాంధీని అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్,ప్రభాకర్ యాదవ్,ఇంద్రారెడ్డి,బొబ్బిలి ఉ మామహేశ్వర్,పత్తి నర్సింగ్‌రావు,సురేందర్,సిద్ధులు,రుక్మరాజ్,హమీదుల్లానగర్ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్,ధయానంద్, మనోజ్ కుమార్,నరసింహ,బన్నీ,ఇమ్రాన్,అంజయ్య యాదవ్,రాజేష్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,ప్రవీణ్, రఫీక్,శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన విజయవంతం చేయాలి

**ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తి లెనిన్**

**మల్కాజిగిరి, జూలై 23(ప్రభాత ఉదయం)**

కేంద్ర ప్రభుత్వ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల పైన చేసిన దాడిని నిరసిస్తూ విద్యార్థులు, నిరుద్యోగ యువత శుక్రవారం తెలంగాణ బందుకు ఇచ్చిన పిలుపును ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ మద్దతు తెలియజేస్తుంది. దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు రాసిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో కేంద్ర ప్రభుత్వము పరీక్షను రద్దు చేయడం. తిరిగి ఎగ్జామ్ నిర్వహించడంతో సుమారు 25 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నరు. నీట్ పరీక్ష రద్దు కావడం, 25 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం, విద్యా విధానం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్ద ఎత్తున జంతర్మంతర్ వద్ద జూలై, 20వ తేదీన నిరసన తెలియజేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాని తక్షణమే రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న 25 మంది విద్యార్థుల తల్లిదండ్రులను తక్షణమే ఆదుకోవాలని, పార్లమెంట్ లో ఈ విషయంపై చర్చ జరగాలని విద్యా విధానంలో సంపూర్ణమైన మార్పులు తీసుకురావాలని డిమాండ్స్ తో ధర్నా నిర్వహించారు. వీరి న్యాయమైన డిమాండ్లను ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ మద్దతు తెలియజేస్తుంది. ఈ డిమాండ్ సాధన కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి, నిరుద్యోగ యువత పైన లాఠీ చార్జీలు, టీఆర్ గ్యాస్ ప్రయోగించి అణిచివేయడానికి ప్రయత్నం చేసిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ తీవ్రంగా ఖండిస్తుంది. కేంద్ర ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరి, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా తేదీ: 24 - 2026 న తెలంగాణ బందుకు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఇచ్చిన పిలుపుకు ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ మద్దతు తెలియజేస్తున్నది. దేశంలో విద్యార్థులు, యువత సినిమాలు, క్రికెట్, సోషల్ మీడియాకి పరిమితం అవుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకున్న, అమలు కానీ వాగ్దానాలు చేసినా, ఇలాంటి అణిచివేత చర్యలకు పాల్పడిన అడిగే వారు లేరు అన్నట్లుగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, పాలకవర్గ పార్టీలకు ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగులు యువత ఏకమై తమ నిరసనను తెలియజేయడమే కాకుండా దాన్ని దేశవ్యాప్త ఉద్యమంగా కొనసాగించడంలో ప్రధానమైన పాత్ర పోషించడం విద్యార్థుల్లో ఉన్న చైతన్యానికి నిదర్శనం. విద్యార్థులు, యువత భూస్వామ్య, సామ్రాజ్యవాద అనుకూల విద్యా విధానానికి వ్యతిరేకంగా శాస్త్రీయ స్వతంత్ర ప్రజాతంత్ర విధానం కోసం తమ పోరాటాన్ని కొనసాగించాలని ప్రజాతంత్ర విద్యార్థుల సంస్థ డిఎస్ఓ పిలుపు నచ్చింది.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, జూలై 23 (ప్రభాత ఉదయం**




కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్, పర్వత్ నగర్ డివిజన్లలో నిర్వహించిన లిఎస్ఆర్ఐ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే ఎలాంటి పొరపాట్లు లేకుండా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటరికి ఆ హక్కు వినియోగించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత మనందరిదేనని ఆయన పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, తొలగింపులు వంటి అంశాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి సహాయం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నుంచి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రతి అర్హులైన ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, మస్తాన్ రెడ్డి, వేముల సత్యం, కనకయ్య రాజు, సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ క్యూర్ బిల్లు-2026పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర అభ్యంతరాలు

హైదరాబాద్, 23 జూలై(ప్రభాత ఉదయం)

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈరోజు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కి ప్రతిపాదిత కోర్ అర్బన్ రీజినల్ ఎకానమీ ఏరియా క్యూర్ బిల్లు--2026లోని పలు నిబంధనలపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. బిల్లును చట్టంగా అమలు చేసే ముందు అన్ని కోణాల్లో సమగ్రంగా పునఃసమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. తన వినతిపత్రంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణాభివృద్ధి , మెరుగైన పాలన లక్ష్యాలను తాము స్వాగతిస్తున్నప్పటికీ, ప్రస్తుతం రూపొందించిన క్యూర్ బిల్లు భారత రాజ్యాంగంలోని 74వ రాజ్యాంగ సవరణ ఆత్మకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన స్వయం ప్రతిపత్తి, అధికార వికేంద్రీకరణ సూత్రాలను ఈ బిల్లు బలహీనపరుస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

తన అభ్యంతరాలను ఈ విధంగా వివరించారు:

అధికారాల కేంద్రీకరణ

ప్రతిపాదిత అపెక్స్ కౌన్సిల్ మరియు ప్రభుత్వానికి అధిక అధికారాలు కల్పించడం ద్వారా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల అధికారాలు గణనీయంగా తగ్గుతున్నాయి. మేయర్, డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ పాత్రలు నామమాత్రంగా మారి ప్రజాస్వామ్య స్థానిక పాలన బలహీనపడుతోంది.

వార్డు కమిటీలకు చట్టబద్ధ హామీ లేదు

బిల్లులో వార్డు కమిటీల ప్రస్తావన ఉన్నప్పటికీ, ప్రతి వార్డులో స్పష్టమైన అధికారాలు, ఆర్థిక వనరులతో కూడిన కార్యనిర్వహణ వార్డు కమిటీల ఏర్పాటు తప్పనిసరి చేసే నిబంధన లేదు. దీనివల్ల ప్రజల భాగస్వామ్యం, క్షేత్రస్థాయి పాలన దెబ్బతింటాయి.

ప్రజలపై అదనపు ఆర్థిక భారం

నీటి సరఫరా, మురుగునీటి వినియోగ రుసుములను కాలానుగుణంగా పెంచే వెసులుబాటు బిల్లులో ఉంది. దీనివల్ల ప్రతి సంవత్సరం రుసుములు పెరిగే అవకాశం ఉండి పట్టణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. క్యాపిటల్ వ్యాల్యూ ఆధారిత ఆస్తి పన్నుక్యాపిటల్ వ్యాల్యూ ఆధారంగా ఆస్తి పన్ను విధించే ప్రతిపాదన వల్ల మధ్యతరగతి కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు మరియు స్థిర ఆదాయం కలిగిన కుటుంబాలపై భారీ పన్ను భారం పడే అవకాశం ఉంది. జోనల్ పరిపాలనకు ఆర్థిక అధికారాల లేమిజోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్వతంత్ర ఆర్థిక అధికారాలు కల్పించలేదు. వారు కమిషనర్ అప్పగించిన అధికారాల మేరకే పనిచేయాల్సి రావడంతో స్థానిక అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగే అవకాశం ఉంది. మున్సిపల్ కార్పొరేషన్లపై ప్రభుత్వ నియంత్రణకార్పొరేషన్ తీర్మానాలను నిలిపివేయడం, ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయించడం, అవసరమైతే ఎన్నికైన కార్పొరేషన్లను రద్దు చేయడం లేదా సూపర్‌సీడ్ చేయడం వంటి అధికారాలు ప్రభుత్వానికి ఇవ్వడం స్థానిక స్వపరిపాలన స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ రాజశేఖర్ రెడ్డి, ఈ బిల్లును తుది రూపు దిద్దే ముందు ప్రజాప్రతినిధులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, పట్టణ పాలన నిపుణులు, పౌర సంఘాలు మరియు ఇతర భాగస్వాములతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఆయన ప్రభుత్వం కింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు: ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల అధికారాలను బలోపేతం చేయాలి. ప్రతి వార్డులో స్పష్టమైన అధికారాలు, తగిన ఆర్థిక వనరులతో కూడిన వార్డు కమిటీల ఏర్పాటు తప్పనిసరి చేయాలి. నీటి ఛార్జీలు, మురుగునీటి రుసుములు, ఆస్తి పన్నుల పెంపు వల్ల ప్రజలపై అనవసర ఆర్థిక భారం పడకుండా రక్షణ కల్పించాలి. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు తగిన స్వతంత్ర ఆర్థిక అధికారాలు కల్పించాలి. కార్పొరేషన్ తీర్మానాలను నిలిపివేయడం, ఎన్నికైన కార్పొరేషన్లను రద్దు చేయడానికి వీలు కల్పించే నిబంధనలను ఉపసంహరించుకోవాలి లేదా తగిన విధంగా సవరించాలి. ఈ సందర్భంగా శ్రీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "పట్టణాభివృద్ధి ప్రజాస్వామ్య వికేంద్రీకరణతో కలిసి సాగాలి. క్యూర్ బిల్లు స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి గానీ బలహీనపరచకూడదు. ప్రజలకు పాలనలో మరింత భాగస్వామ్యం, అందుబాటు ధరల్లో మున్సిపల్ సేవలు, బాధ్యతాయుతమైన స్థానిక పాలన లభించాలి. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, ప్రజాహితం దృష్ట్యా బిల్లులో తగిన మార్పులు చేస్తుందని ఆశిస్తున్నాను." అని అన్నారు. ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పట్టణ స్థానిక సంస్థల రాజ్యాంగబద్ధ స్వయం ప్రతిపత్తిని పరిరక్షిస్తూ, సమర్థవంతమైన పట్టణ పాలనకు దోహదపడే విధంగా క్యూర్ బిల్లులో అవసరమైన సవరణలు చేస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం.**

**మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించిన కలెక్టర్.**

**జిల్లా జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్.**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(ప్రభాత ఉదయం)

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డాక్టర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఐసీయూ, ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. గద్వాల ఆసుపత్రికి మంజూరైన వివిధ వైద్య, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించగా పొదలు పెరగడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగించని పాత మంచాలు, ఇతర వైద్య సామాగ్రిని ఎక్కడపడితే అక్కడ పడేయడం సరికాదని ఇలాంటి స్క్రాప్ ను వేలంపాట నిర్వహించి విక్రయించాలన్నారు. ఎగ్జామినేషన్ ట్రీట్మెంట్ విభాగంలో మానిటర్ యంత్రం పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లో చేయాల్సిన వివిధ పనులపై తగు సూచనలు చేశారు. ఆసుపత్రిలో పలు మరమ్మత్తులు, విద్యుత్, ఇతర పనులకై రూ. 50 లక్షల నిధులను కేటాయించినప్పటికీ సకాలంలో పనులు ప్రారంభించకపోవడంపై సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ఆసుపత్రి పైన అంతస్తులో ఉన్న 50 మంచాల జనరల్ వార్డుకు వెళ్లేందుకు ఉన్న ర్యాంపుకు పైకప్పును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలనీ గుత్తేదారును ఆదేశించారు. రోగుల సహాయకులు వేచి ఉండేందుకు ఆసుపత్రి ఆవరణలో షెడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. వివిధ పనులకై ఇదివరకు కేటాయించిన నిధులు సరిపోకుంటే అదనపు నిధులను మంజూరు చేస్తామని, ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేకుండా రోగులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి పర్యవేక్షకుల చాంబర్ లో కలెక్టర్ వైద్యాధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు, ఇతర సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లు, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. చాలా రోజులుగా విధులకు హాజరుకాని వైద్యులను సరెండర్ చేయాలన్నారు. ఏజెన్సీ ద్వారా అవుట్సోర్సింగ్ విధానంలో సెక్యూరిటీ, శానిటేషన్ కోసం పెద్ద ఎత్తున సిబ్బందిని నియమించారని, వారి సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పర్యవేక్షకురాలు ఝాన్సీ లక్ష్మికి సూచించారు. నిబంధనల ప్రకారం అదనపు సిబ్బందిని నియమించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగుల సదరం శిబిరం నిర్వహణకు నూతనంగా నిర్మించిన భవనాన్ని, రేడియోలజీ, మైత్రి ట్రాన్స్ క్లినిక్, తదితర విభాగాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆసుపత్రి సమీపంలో నిరుపయోగంగా ఉన్న వివిధ వైద్య సిబ్బంది క్వార్టర్స్ ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా వైద్యాధికారులు విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్, వైద్యశాఖ ఏఈ రహీం, వైద్యాధికారులు, తదితరులున్నారు



హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వ్యక్తితో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ షేక్



వైద్యుల డ్యూటీ రికార్డును తనిఖీ చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్





# మాచర్ల జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం అస్తవ్యస్తం

## ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23 (ప్రభాత ఉదయం)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరు పూర్తిగా ధారణంగా మారింది. పాఠశాలలో వండుతున్న అన్నం ఏమాత్రం నాణ్యతగా లేకపోవడంతో విద్యార్థులు ఆ భోజనాన్ని తినలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన సన్న బియ్యం భోజనం అందించాల్సి ఉండగా, ఇక్కడ వండుతున్న అన్నం ముందుగా, సరిగా ఉడకకుండా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి లేని పరిస్థితుల్లో చాలామంది విద్యార్థులు ఆకలితో అలమట్టించలేక, ప్రతిరోజు తమ ఇళ్ల నుంచే భోజనం (క్యారియర్లు) తెచ్చుకుని తింటున్నారు.

**సర్పంచ్ ఆకస్మిక తనికి... హెచ్చరిక:**

పాఠశాలలో భోజనం సరిగా లేక విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్నారని విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వజ్రమ్మ గురువారం పాఠశాలను అకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్నం భోజన వంటశాలను, వండిన అన్నాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనంతో పాటు, మెనూ ప్రకారం కోడిగుడ్లు వండించాల్సి ఉండగా... వంట ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికి వదిలేశారని సర్పంచ్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకుంటూ విద్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడితే ఊరుకునేది లేదని వంట నిర్వాహకులను హెచ్చరించారు. వెంటనే అన్నం నాణ్యతను మెరుగుపరిచి, మెనూ ప్రకారం భోజనం వండించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు నివేదించి వంట ఏజెన్సీ లైసెన్సును రద్దు చేయిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.






# ప్రత్యామ్నాయ పంటలే మేలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(ప్రభాత ఉదయం)

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం శ్రేయస్కరమని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, కేటిదొడ్డి మండల వ్యవసాయధికారి రాజవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కేటిదొడ్డి మండలం కేంద్రంతో పాటు మైలగడ్డ, చింతలకుంట, మల్లాపురం, మల్లాపురం తండా, గువ్వలదిన్నె, కొండాపురం తదితర గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో ఎంపీడీఓ రమణరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఏఓ రాజవర్దన్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని, ఈ పరిస్థితుల్లో రైతులు పొలం మొత్తం వరి సాగు చేస్తే ఆఖరి దశలో నీరందక నష్టపోయే ప్రమాదముందన్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగం గల కంది, జొన్న, పెసర, మినుములు, ఆముదం, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఏఇఓలు, రైతులు పాల్గొన్నారు.

# నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

**హనీమూన్ మర్డర్ ఘటనే నిదర్శనం**

**సోనమ్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ,జూలై23 (ప్రభాత ఉదయం)

సమాజం అనేక మార్పులకు లోనవుతున్న కారణంగా హనీమూన్ మర్డర్ లాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయని సుప్రీం కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. గతేడాది హనీమూన్ సందర్భంగా భర్తను హత్య చేసిన సోనమ్ రఘువంశీ బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఈ కేసులో జస్టిస్ ఎం. ఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం సోనమ్ బెయిల్‌ను రద్దు చేసింది. ఆమె మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మారుతున్న సమాజంలో ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ. సమస్యలకు తక్షణ పరిష్కారాలు కావాలని వారు కోరుకుంటున్నారు. వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన పలు కేసులు భవిష్యత్తులో కోర్టుల ముందుకు వస్తాయని జస్టిస్ సుందరేశ్ అన్నారు. ఇక ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనలర్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ సమాజిక మాధ్యమాల ద్వారా ప్రస్తుత తరానికి అధిక సమాచారం అందుబాటులో ఉందని అన్నారు. కానీ జ్ఞానం మాత్రం లేదని వ్యాఖ్యానించారు. వాట్సాప్‌లో షేర్ చేస్తున్న సమాచారమే జ్ఞానంగా చెలామణీ అవుతోందని జస్టస్ వరాలె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనీమూన్‌కు వెళ్లే భర్త తన వెంట బాడీగార్డులను కూడా తీసుకెళ్లినట్టు చెప్పే కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల మధ్య ఒకప్పుడున్న పరస్పర విశ్వాసం క్రమంగా తగ్గిపోతోంది. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి కుటుంబాలు భార్యాభర్తల సమస్యలను మెరుగ్గా పరిష్కరించేవి' అని సొలిసిటర్ జనరల్ మెహతా చెప్పారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. 'మీరు ఉమ్మడి కుటుంబంలోని వారైతే అసంతృప్తిని ఎదుర్కోవడం, సర్దుకుపోవడం అలవాటు అవుతుంది. చిన్న కుటుంబాల్లోని వారు ఏదైనా తక్కువైతే మారాం చేస్తారు' అని వ్యాఖ్యానించింది. చిన్న కుటుంబాల కారణంగా జనాల్లో డిప్రెషన్ పెరుగుతోందన్న నివేదికలు కూడా ఉన్నాయని మెహతా చెప్పారు.

# క్యూనెట్ పిరమిడ్ మోసం కేసు

**గోవాలో ఐదుగురు ప్రమోటర్ల అరెస్ట్**

హైదరాబాద్,జూలై23 (ప్రభాత ఉదయం)

క్యూనెట్ పిరమిడ్ మోసం కేసులో పోలీసులు ఉక్కుపాదం మోపారు. కోట్ల రూపాయల మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలపై హైదరాబాద్ సీసీఎస్-ఈఓడబ్ల్యూ టీమ్-1 అధికారులు గోవాలో దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కేరళకు చెందిన ఐదుగురు ఇండిపెండెంట్ రిప్రజెంటేటివ్‌లను గోవాలోని నోవోటెల్ రిసార్ట్‌లో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడ నిర్వహించిన ఈవెంట్ సందర్భంగా ఈ దాడులు జరిగాయి. పోలీసులను చూసి నిందితులు ముగ్గురు తప్పించుకున్నారు, వారి కోసం గాలింపు కొనసాగుతోంది. అరెస్టు చేసిన నిందితుల నుంచి పోలీసులు మూడు లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో టయోటా ఫార్చ్యూనర్, కియా, ఎంజీ హెక్టర్ వాహనాలు ఉన్నాయి. అలాగే ఐదు మొబైల్ ఫోన్లు, కీలకమైన డిజిటల్ ఆధారాలను సీజ్ చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లలోని వాట్సాప్ చాట్‌లు, ఇన్‌స్టాగ్రామ్ సందేశాలు, ఆర్థిక లావాదేవీల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. వీటి ఆధారంగా మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాధితుడిని వలలోకి దింపిన నిందితులు మంచి వ్యాపార అవకాశం ఉందని నమ్మించారు. తర్వాత భారీ ఆదాయం వస్తుందని చెప్పి రూ. 7.5 లక్షలు పెట్టుబడి పెట్టేలా ఒత్తిడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే గోవాలో నిర్వహించిన ఈవెంట్‌లో పాల్గొనేందుకు రూ. 30 వేల డిపాజిట్ కూడా వసూలు చేసినట్లు తెలిపారు. క్యూనెట్ వంటి పిరమిడ్, మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లలో కొత్త సభ్యులను చేర్చడం ద్వారా భారీ ఆదాయం వస్తుందని నిందితులు ప్రచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. జూమ్ మీటింగ్‌లు, ఫోన్ కాల్స్ ద్వారా రహస్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ బాధితులను ఆకర్షించినట్లు వెల్లడించారు. ఐటీ ఉద్యోగులు, యువత, గృహిణులు, విద్యార్థులే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి మోసపూరిత స్కీమ్‌లు నడుస్తున్నాయని పోలీసులు హెచ్చరించారు. పిరమిడ్ స్కీమ్‌లు, మనీ సర్క్యులేషన్ పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీసులు సూచించారు. తక్కువ సమయంలో భారీ ఆదాయం వస్తుందని చెప్పే పథకాలను నమ్మవద్దని తెలిపారు. ఇలాంటి స్కీమ్‌లను ప్రచారం చేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.